W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

7-2-2026







## కార్పొరేషన్ అభివృద్ధికి సిపిఐనే దిక్సూచి

కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల వేళ రాజకీయ వాతావరణం వేడెక్కింది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాలు హోరెత్తుతున్నాయి. శుక్రవారం కార్పొరేషన్ పరిధిలోని 20, 57, 49, 10, 58, 59, 60 డివిజన్లలో నిర్వహించిన భారీ రోడ్ షోలు, బహిరంగ సభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

04



# జోరు హోరు

## ఇక రెండ్రోజులే ప్రచారం

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మునిసిపాలిటీలలో ప్రచారం హోరెత్తింది. కొత్తగూడెం కార్పోరేషన్ తో పాటు ఎదులాపురం, మధిర, వైరా, సత్తుపల్లి, ఇల్లందు, అశ్వారావుపేట, కల్లూరు మునిసి పాలిటీలలో ప్రచారం క్లైమాక్స్‌కు చేరింది. పంపకాలకు సర్వం సిద్దమయ్యాయి. ఓటుకు వేయి నుండి ఐదువేల దాకా పంచేందుకు అభ్యర్థులు ఏర్పాట్లు చేసుకున్నారు. గెలుపుకోసం ఎవరికి వారు తగ్గేదెలే అంటున్నారు. కాంగ్రెస్ ఫలితాలపై బాగా ఆశలు పెట్టుకుంది. అన్ని మునిసిపాలిటీలపై కాంగ్రెజె జెండా ఎగరేస్తామని ధీమాగా ఉంది. కొత్తగూడెంలో ట్రయాంగిల్ వార్ నడుస్తోంది.

ఖమ్మం, మహా



03

## చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని కలెక్టర్ జితేష్ పాటిల్ సూచించారు. చర్ల మండలంలో పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం నూతనంగా నిర్మించిన క్రీడా మైదానంలో సిఎం కప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల పట్ల మక్కువ ఉన్న ఏజెన్సీ ప్రాంత యువత తమ ప్రతిభను చాటుకోవడానికి ఈ క్రీడా పోటీలు మంచి అవకాశం అని తెలిపారు.



06

## ఎన్కౌంటర్

### 9 మంది మావోయిస్టులు మృతి

మావోయిస్టుల ఎరివేత లక్ష్యంగా కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్ కొనసాగుతూ ఉంది. చత్తీస్గగడ్ తెలంగాణ సరిహద్దుల్లో జరిగిన ఎన్కౌంటర్లో మావోయిస్టు అగ్రనేత ఉదమ్ సింగ్ మృతి చెంది 24 గంటలు గడవక మునుపే మరో భారీ ఎన్కౌంటర్ కొనసాగుతూ ఉన్నది. చత్తీస్గడ్ - మహారాష్ట్ర సరిహద్దు గడ్చిరోలి జిల్లాలోని పోదేవాడ అభయారణ్యంలో కాల్పులు మోత కొనసాగుతున్నది.

## ఇండ్లు కట్టించే బాధ్యత నాదే

అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్లు కట్టించే బాధ్యత నాదే అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.శుక్రవారం ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన రోడ్ షో లో శాసనసభ్యులు కోరం కనకయ్య డిసిసి అధ్యక్షురాలు దేవి ప్రసన్న తో కలిసి ఇల్లెందు మున్సిపాలిటీ కి సంబంధించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 24 వార్డులలో విస్తృత ప్రచారం నిర్వహించారు.

02



## కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

### రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర పాలనా కాలంలో అన్ని విధాలా అభివృద్ధి చెంది రాష్ట్రం దేశంలో అగ్రగామిగా అవతరించిందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.



06



# మౌలిక వసతులు కల్పించాలి

**చర్ల, మహా:** చర్ల మండల కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన మైదానంలో మౌలిక వసతులు కల్పించాలి అని చర్ల యువత జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. సీఎం కప్ రెండవ ఎడిషన్ పోటీలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా ఎస్పీ రోహిత్ కుమార్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ నేపథ్యంలో చర్ల యువత ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్,భద్రాచలం ఎస్పీకి సత్కారం చేశారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడమైదానంకి మౌలిక సదుపాయాలు కల్పించాలి అని వినతిపత్రం అందచేశారు. స్పందించిన కలెక్టర్ అతిత్వరలోనే విద్యుత్ టాయిలెట్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయిస్తాను అని హామీ ఇచ్చారు. చర్ల కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం డివిజన్ ఉపాధ్యక్షులు పెద్దిరెడ్డి బీ ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ యువజన నాయకులు కాకి అనిల్ పంజా రాజు లాయార్ పరిటాల సంతోష్ సంతోష్ రెడ్డి గడ్డం సాయి చర్ల యువత పాల్గొన్నారు.



# రేగుల గండిలో ఆరోగ్య శిబిరం



**మణుగూరు, మహా :** మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వలస ఆదివాసి గిరిజన గ్రామమైన రేగుల గండిలో శుక్రవారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం లో గ్రామ ప్రజలకు అవస రమైన వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితం గా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లెప్రసీ (కుష్టు వ్యాధి)పై విస్తృత అవగాహన కల్పించారు. లెప్రసీ పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని, లక్షణాలు కనిపించిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందాలని వైద్య సిబ్బంది సూచించారు. వ్యాధిపై ఉన్న అపోహలను తొలగిస్తూ, గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. అలాగే ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఇళ్లలో నీటి నిల్వ కంటైనర్లను పరిశీలించి, దోమల పెరుగుదలను అరికట్టేందుకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. నీటి నిల్వలను శుభ్రంగా ఉంచడం, కంటైనర్లను కప్పి పెట్టడం వంటి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పరంగిణి హెల్త్ ఎడ్యుకేటర్, ఫన్ సత్తెమ్మ, హెచ్‌వీ జానకి, రాంప్రసాద్, కృష్ణ, ఏవీ లక్ష్మీ, ఇందిరా, శారద తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా నిరసన



**మణుగూరు, మహా :** లేబర్ కోడ్‌లకు అనుకూలంగా యాజమాన్యం, కార్మిక శాఖ ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా ఓసీ - 2 గని లో నిర్వహించిన మీటింగ్‌ను శుక్రవారం కార్మిక సంఘాలు ఐక్యంగా కార్మికులతో కలిసి బహిష్కరించాయి. ఈ సందర్భంగా కార్మిక నాయకులు సీఐటీయూ బ్రాంచ్ కార్యదర్శి వల్లూరు వెంకటరత్నం, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి రామ్ గోపాల్, ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ వత్సవాయి కృష్ణంరాజులు మాట్లాడుతూ.. 12వ తేదీన చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. లేబర్ కోడ్‌లను వెంటనే వెనక్కి తీసుకోవాలని, ప్రస్తుతం అమలులో ఉన్న కార్మిక చట్టాలను యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. సమ్మెకు ముందు ఇలాంటి దుందుడుకు చర్యలు మంచివి కావని హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసి నాయకులు లక్ష్మణరావు, సాయి కృష్ణ, ముజఫర్, హుస్సేన్, సతీష్, అబ్రహం, అబ్దుల్ రావూఫ్, దశరథ్, అక్రం తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలందరికీ ఇండ్లు కట్టించే బాధ్యత నాదే

- ముున్సిపల్ ఎన్నికల్లో కాంగటటస్ర్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత మీది
- ఇల్లెందు పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసే బాధ్యత నాది
- రెవిన్యూ మంత్రి పొంగులేటి.. ఇల్లెందు మున్సిపాలిటి లో రోడ్ షో



**భద్రాద్రి కొత్తగూడెం(ఇల్లందు),మహా:** అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్లు కట్టించే బాధ్యత నాదే అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.శుక్రవారం ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన రోడ్ షో లో శాసనసభ్యులు కోరం కనకయ్య డిసిసి అధ్యక్షురాలు దేవి ప్రసన్న తో కలిసి ఇల్లెందు మున్సిపాలిటీ కి సంబంధించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 24 వార్డులలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ...ఇల్లెందు పట్టణంలో నిర్వహించిన ప్రచారంలో అత్యధిక సంఖ్యలో పాల్గొన్న జన సంద్రాన్నిచూస్తుంటే ప్రతిపక్షానికి డిపాజిట్లు దక్కుతాయా అనే అనుమానం కలిగింది అని అన్నారు.
రెవిన్యూ శాఖ మంత్రిగా ప్రభుత్వ భూములు ఎక్కడైతే నివాసయోగ్యానికి అనుకూలంగా ఉన్నాయో తప్పకుండా అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్లు కట్టించే బాధ్యత నాదేనని, ప్రధాన సమస్య సింగరేణి ప్రాంతంలో ఇల్లు కట్టుకున్న వాటిని చాలా వరకు రెగ్యులరైజ్ చేశాం..ఇంకా కొన్ని పెండింగ్లో ఉన్నాయి. త్వరలో 76 జీవో ప్రకారం సమస్యలు పరిష్కరించే బాధ్యత నాదేనని మంత్రిహామీ ఇవ్వడం జరిగింది. రాజీవ్ గృహ కల్పలో, మొండి గోడలతో నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లను పూర్తిచేసి పేదలకు అందిస్తాం, పట్టణంలో అక్రమానికి గురై కబ్జా చేసిన ప్రభుత్వ 20 ఎకరాల భూమిని తిరిగి దాన్ని స్వాధీనం చేసుకొని అక్కడ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడతాం అని, గోవింద సెంటర్ ప్రభుత్వ పాఠశాల దగ్గర ముస్లిం మైనార్టీలకు షాదీకాన భవనం కోసం ఇప్పటికే నిధులు మంజూరు చేశాం, కూసుపల్లి ఓపెన్ కాస్ట్ ని సింగరేణి ద్వారా దాన్ని కూడా ప్రారంభించే కార్యక్రమాన్ని చేపడతామని తెలపడం జరిగింది. .
ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 24 వార్డుల అభ్యర్థులను గెలిపించి మున్సిపాలిటీ అభివృద్ధికి కోసం మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని ఇల్లెందు పట్టణ ప్రజలను కోరడం జరిగింది. మంత్రి పొంగులేటి రోడ్ షోకు అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులలో ఉత్సాహం నెలకొన్నది.

మహా పత్రిక

## ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చదువుతోపాటు

# క్రీడల్లోనూ రాణించాలి





**చర్ల, మహా:** ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని కలెక్టర్ జితేష్ పాటిల్ సూచించారు. చర్ల మండలంలో పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం నూతనంగా నిర్మించిన క్రీడా మైదానంలో సిఎం కప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల పట్ల మక్కువ ఉన్న ఏజెన్సీ ప్రాంత యువత తమ ప్రతిభను చాటుకోవడానికి ఈ క్రీడా పోటీలు మంచి అవకాశం అని తెలిపారు. ఇప్పటికే భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లోని ఎంతోమంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో తమ సత్తాను చాటుకుంటున్నారని ఇంకా ఎంతో మంది క్రీడాకారులు ఈ ప్రాంతం నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. చర్ల సిఐ రాజు వర్మ కృషితోనే ఈ క్రీడామైదానం త్వరగా క్రీడాకారులకు అందుబాటులోకి వచ్చిందని ఆయన కృషికి ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత అన్ని రంగాల్లో రాణించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే మారుమూల గ్రామాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని ఇక ముందు కూడా ఏజెన్సీ ప్రాంతవాసుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఆదివాసీ ప్రజలకు విద్య వైద్యం రవాణా సౌకర్యాలను అందించడంలో ఇతర శాఖల సమన్వయంతో పోలీస్ అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో చర్ల సీఐ రాజువర్మ నిరంతర కృషితోనే ఈ మైదానం త్వరితగతిన మన ముందుకు వచ్చిందని తెలిపారు. భద్రాచలం డివిజన్లోని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థాయికి చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ సెక్రటరీ పరందామయ్య రెడ్డి, చర్ల సిఐ రాజువర్మ, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## వైరా మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రాందాస్ సుడిగాలి పర్యటన

**జూలూరుపాడు, మహా:** వైరా మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు జూలూరుపాడు మండల అధ్యక్షుడు మంగీలాల్ నాయక్ పిలుపులో భాగంగా శుక్రవారం జూలూరుపాడు మండలంలోని పడమట నర్సాపురం, అనంతారం, గుల్లరేవు, మాచినేని పేట తండా, బేతాలపాడు, కాకర్ల, సాయిరాంతండా గ్రామ సర్పంచ్ లతోపాటు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో ప్రచారంలో పాల్గొన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి 8, 11, 20 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల చేతి గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ లను కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు అల్లడి నరసింహారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, ఉపాధ్యక్షుడు లచ్చు నాయక్, మహిళా అధ్యక్షురాలు ప్రియాంక, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లేళ్ళ అప్పిరెడ్డి, వెలగా తిరుపతిరావు, తెల్లబోయిన మల్లికార్జున్ రావు, పుప్పాల శ్రీనివాసరావు, లేళ్ళ నవీన్ రెడ్డి, సంఘం చిన్న రాజు, ఆర్కే నాయుడు, మెంతుల కృష్ణ, ఉసికల వెంకటేశ్వర్లు, సర్పంచ్ లు కోర్సా రమేష్, చంద్రబాబు, లక్ష్మీ కుమారి తోపాటు పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





## మణుగూరులో ప్రైవేట్ ఆసుపత్రుల తనిఖీలు

**మణుగూరు, మహా:** మణుగూరు పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనిచేస్తున్నాయా..? ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయా..? అనే అంశాలపై జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ శుక్రవారం పలు ఆసుపత్రుల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాల్సిందేనని, ఏ ఆసుపత్రి అయినా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. సాధారణ ప్రసవాలపై దృష్టి సాధించిన ఆయన తనిఖీల్లో భాగంగా ముందుగా స్ప్రింగ్ ప్రసూతి ఆసుపత్రిని సందర్శించి గర్భిణీ స్త్రీలకు సంబంధించిన ఎఫ్-- ఫారమ్ నమోదు పత్రాలు, రికార్డుల నిర్వహణను పరిశీలించారు. అవసరం లేని సిజేరియన్ ప్రసవాలను తగ్గిస్తూ, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని వైద్యులకు సూచించారు. సాధారణ ప్రసవాల వల్ల కలిగే లాభాలపై అవగాహన కల్పించే సమాచారం ఆసుపత్రిలో ప్రజలకు కనిపించేలా ప్రదర్శించాలని ఆదేశించారు. అనంతరం సాయి మమతా జనరల్ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి, అక్కడ అందుతున్న చికిత్సలు, సిబ్బంది అందుబాటు, రోగుల భద్రత, పరిశుభ్రత ప్రమాణాలను పరిశీలించారు. ప్రైవేట్ ఆసుపత్రులు ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకుంటూ, నైతిక విలువలతో కూడిన వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ఈ తనిఖీల ప్రధాన లక్ష్యమని పేర్కొన్న డాక్టర్ తుకారం రాథోడ్, నిబంధనలను అతిక్రమించే ఆసుపత్రులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిశాంత్ రావు, జిల్లా ప్రోగ్రామ్ మేనేజ్మెంట్ అధికారి గొంది వెంకటేశ్వర్లు, ఆరోగ్య వైద్యాధికారి పరంగని, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి పార్టీ తరఫున తాను 58వ డివిజన్ నుండి కార్పొరేటర్ గా పోటీ చేస్తున్నట్లు అభ్యర్థి దేవులపల్లి విద్యాసాగర్ తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా ఆయన శుక్రవారం వార్డులో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి విద్యాసాగర్ మాట్లాడుతూ ఎన్నికల్లో తనకు అవకాశం ఇచ్చి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గెలిచిన మరుక్షణమే వార్డులో కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. వార్డులో ప్రధానంగా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తానని స్పష్టం చేశారు. ఇంకా రోడ్లు మంచినీటి సమస్యను పరిష్కరించే విధంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజాసేవ లక్ష్యంగా పనిచేస్తానని అభ్యర్థి విద్యాసాగర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల దాహార్తి తీర్చిన గ్రామ సర్పంచ్

**జూలూరుపాడు, మహా:** మండల పరిధి పడమట నర్సాపురం గ్రామ పంచాయతీలోని దండు మిట్ట తండా ప్రాథమిక పాఠశాలలో గత సంవత్సరం గుర్తు తెలియని వ్యక్తులు పాఠశాలలోని మోటారును దొంగిలించగా, నాటినుండి నేటి వరకు నిత్యవసరాలు, త్రాగునీరు లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకొని సర్పంచ్ లక్ష్మి కుమారి శుక్రవారం నూతన మోటారును ఏర్పాటు చేసి వారి దాహతిని తీర్చింది. పాఠశాల అత్యవసరాన్ని గుర్తించి వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ కి పాఠశాల హెచ్ఎం, నరసమ్మ, అంగనవాడి టీచర్ సరోజ, పాఠశాల విద్యార్థులతోపాటు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బి హారిక, లేళ్ళ అప్పిరెడ్డి, వెలగా తిరుపతిరావు, తెల్లబోయిన మల్లికార్జున రావు, వెలగా రాంబాబు, పుప్పాల శ్రీనివాసరావు, లేళ్ళ నవీన్ రెడ్డి, బోడా వీరు, సంఘం చిన్న రాజు, బూరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పలుగు, పారలు పంపిణీ



**జూలూరుపాడు, మహా:** మండల పరిధి పడమట నర్సాపురం గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు గ్రామ సర్పంచ్ సంఘం లక్ష్మీ కుమారి కార్యదర్శి బి హారిక తో కలసి పలుగు, పారలు, శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హామీ కార్డ్ కలిగివున్న ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని ఉపయోగించుకొని లబ్ది పొందాలని కోరారు. ఈ పథకం గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉందని తెలిపారు. ఈ పథకంతో ఎండాకాలం చాలా కుటుంబాలకు ఆర్థిక సపోర్టును అందిస్తుందని అన్నారు. కావున గ్రామంలోని జాబు కార్డుదారులంతా ఉపాధి హామీ పథకాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దామెర్ల రాములు, గ్రామ పెద్దలు లేళ్ళ అప్పిరెడ్డి, లేళ్ళ రామిరెడ్డి, వెలగా తిరుపతిరావు, సంఘం చిన్న రాజు, తెల్లబోయిన మల్లికార్జునరావు, పుప్పాల శ్రీనివాసరావు, లేళ్ళ నవీన్ రెడ్డి, పోతిని సత్యం, వెలగా రాంబాబు, ఎఫ్ఏ రవి తదితరులు పాల్గొన్నారు.

## డ్రై డే కార్యచరణను పరిశీలించిన అడిషనల్ డీఎంహెచ్ఓ

**జూలూరుపాడు, మహా:** మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గుండెపుడి సబ్ సెంటర్ గుండెపుడి గ్రామంలో డ్రై డే యాక్టివిటీస్ లో భద్రాచలం అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ సైదులు పాల్గొని శుక్రవారం పరిశీలించారు. మండల వ్యాప్తంగా ఉన్న గ్రామీణ వైద్యుల తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయో మెడికల్, వేస్ట్ మేనేజ్మెంట్ గురించి వివరించారు. గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, పరిమితికి మించి వైద్యం చేయరాదని సూచించారు. ఐ డోస్ యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్స్, పెయిన్ కిల్లర్స్ రోగులకు ఇవ్వకూడదని ఆదేశించారు. అదే విధంగా ఫ్లూయిడ్స్ పెట్టడం గాని, క్లినిక్ ని నిర్వహించడం కానీ చేయకుండా, ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని తెలిపారు. అదేవిధంగా పేరుకు ముందు డాక్టర్ అనే పదం కూడా వాడకూడదని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తేజశ్రీ, హెల్త్ సూపర్వైజర్ రత్నకుమార్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణ, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.



# కార్పొరేషన్ అభివృద్ధికి సిపిఐనే దిక్సూచి

- కార్పొరేషన్ అభివృద్ధికి సిపిఐనే దిక్సూచి
- అహంకారులకు కార్పొరేషన్ ఎన్నికలు గుణపాఠం కావాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- కూనంనేని రోడ్ షోలు, ప్రచార సభలకు అపూర్వ స్పందన





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల వేళ రాజకీయ వాతావరణం వేడెక్కింది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాలు హోరెత్తుతున్నాయి. శుక్రవారం కార్పొరేషన్ పరిధిలోని 20, 57, 49, 10, 58, 59, 60 డివిజన్లలో నిర్వహించిన భారీ రోడ్ షోలు, బహిరంగ సభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కొత్తగూడెం అభివృద్ధిలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర చిరస్మరణీయమని బడుగు బలహీన వర్గాల గొంతుకగా సీపీఐ ఎల్లప్పుడూ నిలబడుతుందని స్పష్టం చేశారు. బస్తీల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యల నుంచి సంక్షేమ ఫలాల పంపిణీవరకు వరకు ప్రతి అంశంపై తాము పోరాడుతామని హామీ ఇచ్చారు. కార్పొరేషన్ పాలనలో పారదర్శకత ఉండాలంటే ఎర్రజెండా అభ్యర్థుల విజయం అనివార్యమని పేర్కొన్నారు. గడిచిన రెండేళ్లలో ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేశానని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా నిలబెట్టేందుకు ప్రభుత్వంతో పోరాడి నిధులు మంజూరు చేయిస్తున్నానని పేర్కొన్నారు. ప్రత్యర్థి పార్టీల ప్రలోభాలకు లొంగకుండా నిబద్ధత గల సిపిఐ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించడం ద్వారా అహంకారులకు తగినరీతిలో బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి అంటే కేవలం కాంట్రాక్టులు కాదని సామాన్యుడి ముంగిటకు సంక్షేమ ఫలాలు చేరడం కార్పొరేషన్ సమగ్రంగా అభివృద్ధి సాధించడమే నిజమైన విజయమని ఆయన ఉద్ఘాటించారు. కార్యక్రమాల్లో జిల్లా నాయకులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, ఎస్ కె ఫహీమ్, అభ్యర్థులు మూడ్ గణేష్, సహేరా మహమ్మద్, బోయిన విజయ్ కుమార్, మహమ్మద్ అబ్దుల్ సల్మా, కొచ్చెర్ల రాకేష్ కాంత్, ఇమ్రాన్ మహమ్మద్, బేత అనంతలక్ష్మి, నాయకులు యూసుఫ్, తుమ్మ నర్సయ్య, పల్నాటి ప్రశాంత్, అస్మత్, జడల ప్రకాష్, అజీజ్, జక్కుల రాములు, కుమారి హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంకెంత కాలం



**నేలకొండపల్లి, మహా:** యూరియా కోసం ఇంకా ఎంత కాలం ఇబ్బందులు పడాలని...మా గ్రామం....మా సోసైటీ వద్ద యూరియా ను ఇతర ప్రాంతాలకు చెందిన రైతులు తీసుకెళ్లటం ఎంత వరకు సబబు అని...మా సోసైటీ యూరియా మాకే ఇవ్వాలని రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని బోదులబండ సోసైటీ వద్ద శుక్రవారం యూరియా పంపిణీ కి చర్యలు చేపట్టారు. మొత్తం 440 యూరియా సోసైటీ లో నిల్వ ఉంది. వీటిని యాఫ్ లో నమోదు చేసుకున్న వివిధ . ప్రాంతాలకు చెందిన వారికి యూరియా ఇస్తుండటంతో స్థానిక రైతులు అగ్రహాం వ్యక్తం చేశారు. మా సోసైటీ రైతులు మాకే ఇవ్వాలని పంపిణీ కార్యక్రమం ను అడ్డుకున్నారు. సోసైటీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. రైతులు ఆందోళన తో చేసేది లేక.. సోసైటీ సీఈవో జగదీష్ యూరియా పంపిణీ కార్యక్రమం ను నిలిపివేశారు. సొసైటీ వద్ద కు పెద్ద ఎత్తున రైతులు చేరుకున్నారు. ఆందోళన తీవ్ర స్థాయి కి చేరుతుండటంతో సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలం కు చేరుకున్నారు. సోసైటీ అధికారులు యూరియా పంపిణీ ని నిలిపివేయటంతో రైతులతో చర్చించి ఆందోళన విరమించేలా చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు..స్మార్ట్ ఫోన్ లేని రైతులు యూరియా ను ఎలా బుక్ చేసుకోవాలని సూచించారు. మా సోసైటీ యూరియా ను జిల్లాలో ఇతర ప్రాంతాల కు చెందిన రైతులకు ఇవ్వటం ను తీవ్రంగా ఖండించారు. నిబంధనలు ఎలా ఉంచుతారో మాకు తెలియదు...మా యూరియా ను మాకే ఇవ్వాలని....అధికారుల వద్ద తాడో పేడో తెల్చుకుంటామని రైతులు అగ్రహాం వ్యక్తం చేశారు. అప్పటి వరకు యూరియా పంపిణీ చేయవద్దని రైతులు డిమాండ్ చేశారు. ఇక పైనంపల్లి సోసైటీ వద్ద యాఫ్ నమోదు లో సాంకేతిక సమస్యల కారణంగా రైతులు ఆందోళన చేశారు.

# సింగరేణి పాఠశాలలు ఉన్నత ప్రమాణాల విద్యకు నిలయాలు

## జీఎం దుర్గం రామచందర్



**మణుగూరు, మహా :** సింగరేణి యాజమాన్యంలోని పాఠశాలలు ప్రైవేట్ విద్యాసంస్థలకు ధీటుగా సకల సౌకర్యాలతో ఉన్నత ప్రమాణాల విద్యను అందిస్తూ విద్యార్థుల్లో వైజ్ఞానిక, సృజనాత్మక ప్రతిభను వెలికితీస్తున్నాయని సింగరేణి మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ అన్నారు. మణుగూరు ఏరియా పీవీ కాలనీ సింగరేణి పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన 48వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సింగరేణి పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడి సంస్థకు మంచి పేరు తెచ్చిపెడుతున్నారని తెలిపారు. అలాంటి పూర్వ విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుత విద్యార్థులు క్రమశిక్షణ, అంకితభావంతో చదువుతూ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి తమ పాఠశాలకు గౌరవాన్ని తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న ఇన్‌చార్జ్ జీఎం (సివిల్) ఢ ఎడ్యుకేషన్ పాట్రన్ మెంబర్ డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ, ఏకాగ్రత, సంకల్పం, అంకితభావం ఎంతో అవసరమని పేర్కొన్నారు. సింగరేణి పాఠశాల కరస్పాండెంట్ అండ్ డీజీఎం (పర్సనల్) ఎస్ రమేశ్ మాట్లాడుతూ సమయం అమూల్యమైందని, సెల్‌ఫోన్లు, టీవీలకు దూరంగా ఉండి చదువుపై పూర్తి దృష్టి పెట్టాలని సూచించారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులని, గొప్ప విద్యావంతులుగా ఎదిగి తల్లిదండ్రుల కలలను నెరవేర్చడంతో పాటు సమాజం, దేశానికి సేవలందించాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్ కల్యాణి వార్షిక నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా వివిధ పోటీలు, క్రీడాంశాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పూర్వ విద్యార్థి శ్రీకర్ (ఎంఎటీ ట్రైనీ--ఐటీ), కుమారి అన్విత (మెకానికల్ ఫోరమెన్)తో పాటు ఉత్తమ ఉపాధ్యాయులు, ఉత్తమ కార్యాలయ సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో జీఎం (సివిల్) డి వెంకటేశ్వర్లు, సేవ అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్, ఎస్‌ఓ టు జీఎం బి శ్రీనివాస చారి, డీజీఎం (సివిల్) శివ ప్రసాద్, పీఈటీ షాహిద్, ఉపాధ్యాయులు, ఉపాధ్యేతర సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సీతారామ ఆఫీసర్స్ క్లబ్‌లో ఘనంగా క్లబ్ డే వేడుకలు

**భద్రాచలం,మహా:** భద్రాచలం పట్టణంలోని శ్రీ సీతారామ ఆఫీసర్స్ క్లబ్‌లో క్లబ్ డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు , భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ , ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి. రాహుల్ , భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శివ నాయక్ , ఎఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ , ఎంవీఐ సంఘం వెంకట పుల్లయ్య , తహసిల్దార్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. క్లబ్ డే సందర్భంగా నిర్వహించిన బ్యాడ్మింటన్ మరియు టెన్నిస్ టోర్నమెంట్లలో విజేతలు మరియు రన్నర్‌అప్‌లకు అతిథులు కప్‌లను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, ఉద్యోగులతో పాటు ప్రతి ఒక్కరూ క్రీడలను అలవర్చుకోవాలని సూచించారు.







# పాల్వంచ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు
- మల్లెల స్వప్న కుమారి విజయాన్ని కాంక్షిస్తూ మున్సిపల్ ఎన్నికల ప్రచారం
- గెలిపించే బాధ్యత మీది.. అభివృద్ధి చేసే బాధ్యత నాది
- 37వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి మల్లెల స్వప్న కుమారి

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** పేద మధ్య తరగతి స్థితిగతులు మార్చడం కేవలం బీఆర్ఎస్ కేసీఆర్ తోనే సాధ్యమవుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ విప్, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు స్పష్టం చేశారు. శుక్రవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని 37వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి మల్లెల స్వప్న కుమారి విజయాన్ని కాంక్షిస్తూ రేగా కాంతారావు ఆ వార్డులో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించి స్వయంగా ఓటర్లను కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి మల్లెల స్వప్న కుమారిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్ పై బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలని కోరారు. రానున్న రోజుల్లో కేసీఆర్, కేటీఆర్ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని చెప్పారు. కాంగ్రెస్ పాలనకు తెలంగాణ ప్రజలు విసిగిపోయారని తెలిపారు. లోట్టపోయి సొట్టపడ్డ కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు తన్నితరిమేస్తారని హితవు చెప్పారు. ఆరు గ్యారంటీలతో ప్రజలను నిండా ముంచారాని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు రైతు బంధు, మహిళలకు 2500, తులం బంగారం, అవ్వ తాతలకు 4000 పింఛను, విద్యార్థులకు స్కూటిలు, ఇస్తానని చెప్పి అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఒక్క నోటిఫికేషన్ ను కూడా రేవంత్ సర్కార్ ఇవ్వలేదన్నారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. ఇకనైనా ప్రజానీకం కాంగ్రెస్ దుర్మార్గ పాలనకు చమరగీతం పలకాలని అభివృద్ధి చేసే బిఆరెస్ పార్టీకి అమూల్యమైన ఓటేసి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. గెలిపించే బాధ్యత మీది.. అభివృద్ధి చేసే బాధ్యత నాది అని పాల్వంచ మున్సిపాలిటీ 37వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి మల్లెల స్వప్న కుమారి అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఈసారి తనకు ఒక అవకాశం ఇచ్చి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తాను గెలిచిన అనంతరం వార్డును మోడల్గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించే విధంగా తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. వార్డులో మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా తాను పనిచేస్తానని అభ్యర్థి మల్లెల స్వప్న కుమారి అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పాల్వంచ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# మా గోడు పట్టించుకోరా సారూ



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 6 మహా:** దుమ్ము, దూళి...పొగ తో పంటలతో పాటు అనారోగ్యం పాలవుతున్నామని.... ఏందీ సారూ... మా గోడు పట్టించుకోరా..మేము పంటలు వదులుకోవాలా... ప్రాణాలను వదిలేయాలా..మీరు చెప్పండి...అంటూ బాధిత రైతులు... పోల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారుల వద్ద వాపోయారు... వివరాలు ఇలా ఉన్నాయి...ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని అప్పలనరసింహాపురం వద్ద ఉన్న స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ వలన తమ పంటలతో పాటు ప్రాణాలకు, నష్టం జరుగుతుందని బాధిత రైతులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఈఈ బీ.రవీందర్. ఏఈ అజయ్ లు శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మిర్చి "తోటలను కలియతిరిగి పంట నష్టం ను పరిశీలించారు. రైతులు, కూలీలు వద్ద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధిత రైతులు తమ గోడును వినిపించారు. దుమ్ము, దూళితో పంటలను నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పొగ వలన అనారోగ్యం బారిన పడుతున్నామని పేర్కొన్నారు. క్యాన్సర్, చర్మ వ్యాధులు తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆరోపించారు. మసీ వలన మిర్చి వేరటానికి కూలీలు కూడ రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా కొత్తగా నిర్మిస్తున్న మరో ఫ్యాక్టరీ నిర్మాణం ను,నిలిపివేయాలని . డిమాండ్ చేశారు. రైతుల వద్ద నుంచి వివరాలు సేకరించిన ఈ.ఈ. రవీందర్ మాట్లాడారు... కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో సేకరించిన వివరాలు...రైతుల అభిప్రాయాలను పూర్తి స్థాయి నివేదిక ను రాష్ట్ర పోల్యూషన్ కంట్రోల్ బోర్డు కి అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు జిడుగు శ్రీనివాసరావు, రమేష్, జిడుగు లక్ష్మినారాయణ, వెంకటనారాయణ, అంజిబాబు, యలగాల మేరయ్య, రాంబాబు, భూషయ్య, గోవిందయ్య, రామారావు, భాస్కర్రావు తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

### రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర పాలనా కాలంలో అన్ని విధాలా అభివృద్ధి చెంది రాష్ట్రం దేశంలో అగ్రగామిగా అవతరించిందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. మహానేత కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి ప్రజల ఘోస తీర్చారని అభివృద్ధి సంక్షేమం రెండు కండ్లుగా పదేళ్లు సుపరిపాలన అందించారని కొనియాడారు. ఎంపీ రవిచంద్ర శుక్రవారం కొత్తగూడెం 22వ డివిజన్ సుజాతానగర్, 60వ డివిజన్ కూలీ లైన్, 55వ డివిజన్ గణేష్ టెంపుల్ ఏరియా, 58వ డివిజన్ హనుమాన్ బస్తీలలో మునిసిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ కేసీఆర్ మార్గ నిర్దేశనం, పురపాలక శాఖ మంత్రిగా పనిచేసిన కే.టీ.రామారావుల సహకారంతో ఎమ్మెల్యేగా వనమా వెంకటేశ్వరరావు కొత్తగూడెంను ప్రగతిని పరుగులు పెట్టించారన్నారు. సుమారు 3,000 కోట్లు ఖర్చు చేసి కొత్తగూడెం పట్టణాన్ని, నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పర్చారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు గాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను ఏర్పాటు చేశారని తెలిపారు. మెడికల్ నర్సింగ్ కాలేజీల ఏర్పాటుతో పాటు పాల్వంచలో అధునాతన కలెక్టరేట్ నిర్మించడం జరిగిందని చెప్పారు. సుజాతానగర్ నుంచి లక్ష్మీపురం రోడ్డును వెడల్పు చేసి సెంట్రల్ డివైడర్, వీధి దీపాలు ఏర్పాటు చేశారని, చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రతగా తీర్చిదిద్దారని ఎంపీ వద్దిరాజు వివరించారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్, ఖమ్మం నగరాల మాదిరిగా కొత్తగూడెం ఒక వెలుగు వెలిగిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమమే తప్ప ఇప్పుడు రూపాయి పని కూడా జరగడం లేదని ఈ రెండేళ్లు వెనక్కిపోయిందని, రానున్న మూడేళ్లు ఇంకా నష్టం జరిగే ప్రమాదం ఉందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. రాష్ట్రాన్ని సాధించడమే కాక అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేసి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని పెంపొందించిన కేసీఆర్ ముఖం చూసి కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ కు ఘన విజయం చేకూర్చాల్సిందిగా ఎంపీ వద్దిరాజు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, ఆయన కుమారుడు రాఘవ, మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ సీతామహాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## పోదేవాడ అభయారణ్యంలో ఎన్కౌంటర్



**చర్ల, మహా:** మావోయిస్టుల ఎరివేత లక్ష్యంగా కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్ కొనసాగుతూ ఉంది. చత్తీస్గగడ్ తెలంగాణ సరిహద్దుల్లో జరిగిన ఎన్కౌంటర్లో మావోయిస్టు అగ్రనేత ఉదమ్ సింగ్ మృతి చెంది 24 గంటలు గడవక మునుపే మరో భారీ ఎన్కౌంటర్ కొనసాగుతూ ఉన్నది. చత్తీస్గడ్ - మహారాష్ట్ర సరిహద్దు గడ్చిరోలి జిల్లాలోని పోదేవాడ అభయారణ్యంలో కాల్పులు మోత కొనసాగుతున్నది. ఈ ఎన్కౌంటర్లో ఇప్పటివరకు 9మంది మావోయిస్టులు మృతి చెందారు. గడ్చిరోలి నారాయణపూర్ జిల్లా సరిహద్దులోని పోదేవాడ అడవి ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్న పక్క సమాచారంతో పోలీసులు సీ 60 కమాండోలు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో మావోయిస్టులు ఎదురుపడటం తో ఇరు వర్గాల మధ్య కాల్పులు మొదలయ్యాయి. ఈ ఎన్కౌంటర్లో 9 మంది మావోయిస్టులు మృతి చెందారు. సంఘటన స్థలంలో ఏకే 47, ఎస్ ఎల్ ఆర్, భారీగా మందు గుండు సామాగ్రి కిట్ బ్యాగులు భద్రతాభలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని ఉన్నతాధికారులు తెలిపారు. స్పాట్లోనే పోలీసు మృతి. మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో సి 60 బెటాలియన్కు చెందిన దీపక్ మండవి తీవ్రగాయాలతో అక్కడికక్కడే ప్రాణాలను కోల్పోయాడు. మరో కమాండర్ తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని హెలికాప్టర్లో ఎయిర్ లిఫ్ట్ చేసి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. దీనితో ఆ ప్రాంతంలో యుద్ధ వాతావరణం నెలకొన్నది. కేంద్ర ప్రభుత్వం మార్చినాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలిస్తామని ప్రకటించిన విషయం విదితమే. గడువు సమీపిస్తున్న కొద్ది మావోయిస్టుల కదలికలపై భద్రత బలగాలు మరింత నిఘా పెంచే ఆస్కారం లేకపోలేదు.

## చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**చర్ల, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధుల కేసులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. తనిఖీల్లో భాగంగా ఓపీ విభాగం, రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్‌పేషెంట్ వార్డు, వ్యాక్సినేషన్ రూమ్, మందుల గది, డయాలసిస్ కేంద్రం తదితర అన్ని విభాగాలను జిల్లా కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. డయాలసిస్ కేంద్రంలో ప్రస్తుతం 23 మంది రోగులు చికిత్స పొందుతున్నట్లు సిబ్బంది జిల్లా కలెక్టర్‌కు వివరించారు. రోగులకు అవసరమైన వైద్య సదుపాయాలు, సేవలు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అటెండెన్స్ రిజిస్టర్లు, ఓపీ రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, నిర్వహణ తీరుపై సమీక్ష నిర్వహించారు. విధుల్లో ఉన్న మెడికల్ ఆఫీసర్‌తో పాటు ఇతర సిబ్బంది హాజరును కూడా పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారికి అవసరమైన మందులు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాన్ని తెలుసుకున్నారు. జ్వరం, జలుబు, దగ్గు వంటి సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రోగులకు సూచించారు. అలాగే పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో మందుల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మందుల కోసం ఒక నెల ముందుగానే మెడిసిన్ ఇండెంట్ సమర్పించాలని మెడికల్ ఆఫీసర్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అన్ని రకాల అవసరమైన మందులు, వ్యాక్సిన్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా ఆసుపత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, వైద్యులు రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఆసుపత్రికి అవసరమైన పరికరాలు, కల్పించవలసిన వసతులపై సమగ్ర నివేదిక అందించాలని, వాటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ సాయి వర్ధన్, వైద్యులు కాంత్, రవికుమార్, నర్సులు, ఫార్మసిస్ట్‌తో పాటు విధుల్లో ఉన్న ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కల్లూరు గడ్డపై కాషాయ సునామీ

**సత్తుపల్లి, మహా:** అధికారమే పరమావధిగా అబద్ధపు హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి కల్లూరు మున్సిపల్ ఎన్నికలే సరైన గుణపాఠం కావాలని, ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను నట్టేట ముంచిన ఘనత రేవంత్ రెడ్డి సర్కార్‌కే దక్కుతుందని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల కో ఇన్చార్జి మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి నిప్పులు చెరిగారు. కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచార పర్వంలో భాగంగా శుక్రవారం కల్లూరు పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీ కాషాయ సునామీని తలపించింది. మున్సిపల్ పోరులో భాగంగా కల్లూరు పురవీధుల్లో బీజేపీ చేపట్టిన ఈ శక్తి ప్రదర్శన అధికార పార్టీ వర్గాలను ఉలిక్కిపడేలా చేసింది. పట్టణంలోని ప్రధాన రహదారులన్నీ జనసంద్రంగా మారగా, యువత డప్పు వాయిద్యాలు, తీన్మార్ డాన్సులతో చేసిన కోలాహలం ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఓపెన్ టాప్ వాహనంలో పొంగులేటి సుధాకర్ రెడ్డితో పాటు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఇంచార్జ్ బద్దం మహిపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా కల్లూరు నడిబొడ్డున జరిగిన బహిరంగ సభలో పొంగులేటి సుధాకర్ రెడ్డి తనదైన వాగ్ధాటితో ప్రసంగించారు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, అరచేతిలో వైకుంఠం చూపించిన కాంగ్రెస్ నాయకులు నేడు ముఖం చాటేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఢిల్లీ నుంచి ప్రధాని నరేంద్ర మోడీ పంపిస్తున్న కోట్లాది రూపాయల నిధులను దారి మళ్లిస్తూ, కేంద్రం పథకాలకు తమ స్టిక్కర్లు వేసుకుని ఘనకార్యంగా చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వ మోసపూరిత విధానాలను ఇకపై సాగనివ్వబోమని హెచ్చరించారు. మున్సిపాలిటీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన వంటి పథకాల ద్వారా భారీగా నిధులు కేటాయిస్తుంటే, రాష్ట్ర



ప్రభుత్వం ఆ నిధులను ఇతర అవసరాలకు మళ్లిస్తూ స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. కల్లూరు మున్సిపాలిటీ దుమ్ము ధూళితో, సరైన డ్రైనేజీ లేక, మౌలిక వసతులు లేక అల్లాడుతుంటే ఇక్కడి పాలకులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అంతకుముందు పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై కూడా పొంగులేటి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఉప్పర్ల శారద, దొంగల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు గుత్తా వెంకటేశ్వరరావు, నాయుడు రాఘవరావు, యాపా సీతయ్య, సురేందర్ రెడ్డి, నున్న రవికుమార్, బోయల వెంకట్, నంబూరి రామలింగేశ్వరరావు, ఈవి రమేష్, గుమ్మా రామ కృష్ణ, ఆపద వెంకట రామారావు పాల్గొన్నారు.

## మట్టిగుట్టలతో ఇక్కట్లు

**సత్తుపల్లి, మహా:** మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీలో సింగరేణి యాజమాన్యం గత మూడు నెలలగా డ్రైనేజీ నిర్మాణం చేపడుతుంది. ఈ క్రమంలో త్రవ్విన మట్టిని రోడ్డు పక్కన గుట్టలుగా పోస్తున్నారు.ఈ మట్టి గుట్టలు జాతీయ రహదారికి పక్కన ఉన్న గృహాలకు సమీపంగా ఉండడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వాహనాలను దాటే క్రమంలో రోడ్డు పక్కన స్థలం లేకపోవడంతో వాహనాలు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నాయని, పిల్లలు పాఠశాలలకు వెళ్ళే సమయంలో స్కూల్ బస్సులు ఇండ్ల ముందు నిలిపే పరిస్థితి లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ విషయంపై డ్రైనేజీ కాంట్రాక్టర్ కు పలుమార్లు విన్నవించుకున్న నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తమ సమస్యను పట్టించుకోవడంలేదని పరిసర ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి అధికారులు ఈ విషయం స్పందించి రోడ్డు పక్కన మట్టిగుట్టలను తొలగించాలని కోరారు.



## ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎం అండ్ హెచ్ఓ తుకారామ్ రాథోడ్

**పినపాక, మహా:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారామ్ రాథోడ్ జిల్లాలోని పినపాక, కరకగూడెం, జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శుక్రవారంఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కరకగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని బట్టుపల్లి ఉపకేంద్రాన్ని కూడా సందర్శించి, 'డ్రైడే--ఫ్రైడే' కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించి, పలు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, హాజరు పట్టికను సక్రమంగా నిర్వహించాలని, రోగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి అవసరమైన సేవలను సమర్థవంతంగా అందించాలని సూచించారు. అలాగే సిజేరియన్ కాన్పుల సంఖ్యను తగ్గించి, సాధారణ కాన్పులు ఎక్కువగా జరిగేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ సందర్శన

**బూర్గంపహడ్ మహా:** భద్రాచలం పట్టణంలో త్వరలో ఐటీడీఏ ఆధ్వర్యంలో ప్రజలందరికీ సరసమైన ధరలకు అన్ని రకాల వస్తువులు లభించే విధంగా గిరి మాల్ట్ ప్రారంభిస్తున్నామని, చిన్న తరహా పరిశ్రమలు నడుపుకుంటున్న ఆదివాసి గిరిజన కుటుంబాలు సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు నేరుగా మీరు తయారు చేస్తున్న ముడి సరుకులను గిరి మాల్ట్ కు సరఫరా చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు బూర్గంపాడు లోని అక్షయ గ్రామీణ చెక్క గానుగ వేరుశెనగ నూనె తీసి అమ్మకాలు జరుపుకొని జీవనోపాధి పొందుతున్న యూనిట్ సభ్యులను ఆయన సంప్రదించి నూనె తీసే విధానాన్ని, వేరుశెనగల కొరకు మార్కెటింగ్ సౌకర్యం చేసుకుంటున్న వివరాలను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజనులకు మరియు ప్రజలకు నాణ్యతగా ఉండే అన్ని రకాల ఆహార పదార్థాలు మరియు ఇంటి అవసరాలకు ఉపయోగపడే అన్ని రకాల నిత్యవసర వస్తువులు లభించేలా గిరి మాల్టును శ్రీరామనవమికి ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని అందుకు నాణ్యతగా తయారుచేసిన నూనెను నేరుగా గిరి మాల్టకు సరఫరా చేయాలని వారికి సూచించారు. అనంతరం ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో గిరిజన గర్భిణీ స్త్రీలకు బాలామృతం పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని, గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా అంగనవాడి సెంటర్లో అందిస్తున్న బాలమృతాన్ని తప్పకుండా తీసుకోవాలని, ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగనవాడి టీచర్లు మీ పరిధిలో ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి తప్పనిసరిగా అంగన్వాడి సెంటర్ కు వచ్చి బాలమృతం తీసుకునే విధంగా చూడాలని అలాగే రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులకు తప్పనిసరిగా పౌష్టికాహారం అందేలా చూడాలని అన్నారు. ప్రతిరోజు అంగన్వాడి సెంటర్లో పనిచేయుచున్న ఆయాలు పిల్లల శుభ్రత



గురించి వారి తల్లిదండ్రులకు తెలియజేయాలని, పిల్లలు అంగన్వాడి సెంటర్ కు రాగానే వారి యొక్క మానసిక స్థితిగతులను గమనించి వారికి ఆటపాటలతో పాఠశాల వైపు దృష్టి మరిల్చే విధంగా చూడాలని అన్నారు. అంగన్వాడి టీచర్లు ఇంటింటికి తిరిగి గర్భిణీ స్త్రీలకు బాలామృతం, చిన్నారులకు పౌష్టికాహారం పెట్టే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు బాలామృతానికి సంబంధించిన ఆహార వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, సిడిపిఓ రేవతి, సూపర్వైజర్ సక్కుబాయి, శ్రీదేవి మరియు మహిళలు పాల్గొన్నారు.



# పినపాక ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కొంపెల్లి సంతోష్

- ఉపాధ్యక్షులుగా గొడిశాల యోగి
- ప్రధాన కార్యదర్శిగా గుడి కందుల రాజశేఖర్
- ట్రెజరరీగా గాడుదుల దిలీప్ కుమార్
- గౌరవ అధ్యక్షులుగా నిట్ట వెంకటేశ్వర్లు..

పినపాక,మహా: సత్యమేవ జయతే పినపాక ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ నెంబర్ 65/ 22 నూతన కమిటీని 16 మంది సభ్యులతో శుక్రవారం రాళ్లవాగు పెద్దమ్మ గుడి వద్ద ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలో అధ్యక్షులుగా కొం పెల్లి సంతోష్, ఉపాధ్యక్షులుగా గొడిశాల యోగి, ప్రధాన కార్యదర్శిగా గుడికందుల రాజశేఖర్, కోశాధికారిగా గాడుదుల దిలీప్ కుమార్, గౌరవ అధ్యక్షులుగా నిట్ట వెంకటేశ్వర్లు,గౌరవ సలహాదారుగా నిమ్మ లింగారెడ్డి, సంస్కృతిక క్రీడా విభాగం బోడ లక్ష్మణరావు, సహాయ కార్యదర్శిగా రేసు కోటేశ్వరరావు, సలహాదారులుగా కొంపెల్లి మల్లేష్ నాగేష్ కొంపెల్లి, సభ్యులుగా , గుమాస్ వెంకటేశ్వర్లు, దొడ్డ శ్రీనివాసరావు,తోకల శంకర్, మహమ్మద్ రియాజ్, వీరముష్టి ఉదయ్ కుమార్, అండం యాకన్నలతో కూడిన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్ర మానికి అతిథులుగా న్యాయ సలహాదారులుగా గౌరవ ప్రముఖ న్యాయవాది కర్నే రవి, బిల్లా నాగేంద్రబాబు, శ్రీరామ్ బృహస్పతి, కర్నే బాబు, సుధీర్ బాబు, పాల్గొన్నారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు



తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంపెల్లి సంతోష్ మాట్లాడుతూ పాత్రికేయులందరికీ న్యాయం చేకూరి విధంగా కృషిచేస్తానని , పినపాక పాత్రికేయులందరికీ, గౌరవ శాసనసభ్యులు పాయం యంవెంకటేశ్వర్లు ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అన్నారు. మండలంలో ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని ప్రజా సమస్యను అధికారులకు చేర వేయడంలో సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ ముందుంటుందని తెలిపారు.





### శ్రీ సీతారామ ఆఫీసర్స్ క్లబ్‌లో

# ఘనంగా క్లబ్‌డే వేడుకలు

**భద్రాచలం,మహా:** భద్రాచలం పట్టణంలోని శ్రీ సీతారామ ఆఫీసర్స్ క్లబ్‌లో క్లబ్ డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు , భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ , ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి. రాహుల్ , భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శివ నాయక్ , ఎఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ , ఎంవీఐ సంఘం వెంకట పుల్లయ్య , తహసిల్దార్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. క్లబ్ డే సందర్భంగా నిర్వహించిన బ్యాడ్మింటన్ మరియు టెన్నిస్ టోర్నమెంట్లలో విజేతలు మరియు రన్నర్‌అప్‌లకు అతిథులు కప్‌లను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, ఉద్యోగులతో పాటు ప్రతి ఒక్కరూ క్రీడలను అలవర్చుకోవాలని సూచించారు.